నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 23
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# వరి సాగుకు సన్నద్ధం.

-జోరుగా నరుమళ్ళు, నారు వేతలు
-దేవుడు పై భారం
-కూలీలకు డిమాండ్.

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ ) జలాశయాలు అడగంటటం తో ఈ సంవత్సరం రెండవ పంటకు సాగు కు విరామం ప్రకటించారు. కానీ దేవుని పై భారం వేసి ప్రస్తుతం పలుచోట్ల రెండవ పంట వరి సాగుకు ఆలస్యం గా ప్రారంభించారు. దేవుని పై భారం వేసి పంట సాగు ప్రారంభించిన అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సోమశిల, కండలేరు రాళ్లపాడు, కనిగిరి, గండిపాలెం జలాశయాలు అన్నదాత ల పాలిట వరాలు. ఈ జలాశయాలలో నీటి మట్టాలు కనిష్ఠ స్థాయి కు చేరుకున్నాయి. 77.988 టి. ఎం. సి. లు సామర్థ్యం కల సోమశిల జలాశయం లో 7.691టి. ఎం. సి. లకు,68టి. ఎం. సి. ల సామర్థ్యం గల కండలేరు జలాశయం 6టి. ఎం. సి.



లకు 3.45 టి. ఎం. సి. ల సామర్థ్యం గల కనిగిరి రిజర్వాయర్ 0.4 టి. ఎం. సి. లకు 1.05 టి. ఎం. సి. ల నీరు గల రాళ్ళ పాడు 0.4 టి. ఎం. సి. లకు, గండిపాలెం రిజర్వాయర్ సామర్థ్యం 1.88 టి. ఎం. సి. లు అయితే ప్రస్తుతం 0.205 టి. ఎం. సి. లకు అడుగంటి పోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో సాగు నీరు ఇబ్బందులు వస్తాయని అన్నదాతలు మార్చి - ఏప్రిల్ నెలలో సాగు చేయాల్సిన వరి సాగు కు విరామం ఇచ్చారు.

**సాగుకు సన్నద్ధం......**

కనిగిరి రిజర్వాయర్ కింద లక్షల ఎకరాల్లో వరి సాగుకు సన్నద్ధం అయ్యారు. ఈ రిజర్వాయర్ కింద మోటార్లతో సాగు ఎక్కువగా ఉండడం తో అన్నదాతలు పంటకు శ్రీకారం చుట్టారు. ముందస్తు గానే నారుమళ్ళు సిద్ధం చేసుకున్నారు. నారు మళ్లకు అవసరమైన నీరు మోటార్ల ద్వారా రావడం తో నారు మళ్లను విజయవంతం గా పెంచుకున్నారు. ప్రస్తుతం నారు వేతలను సైతం ప్రారంభించారు. భూగర్భ జలాలు కూడా అడుగంటు తుండడం తో



పంట సాగు పై అన్నదాతలు ఆందోళన చెందుతూనే సాగుకు సిద్దమైనారు.

**దేవుని పై భారం......**

దేవుని పై భారం వేసి అన్నదాతలు వరి సాగు ప్రారంభించి ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. రుతుపవనాలు జూన్ మొదటి వారం లోనే వస్తాయనే వార్త వారిని ఆనందం లో ముంచుతుంది. ఇప్పుడు నారువేతలు వేస్తే ఇరవై రోజులకు రుతుపవనాల వర్షాలు వస్తే వరి పంట బలం గా పెరుగుతుందని అన్నదాతలు ఆశ పడుతున్నారు.

**కూలీలకు డిమాండ్..........**

గత రెండు నెలలు గా పనులు లేక ఎన్నికల పనుల్లో బిజీగా గడిపిన వ్యవసాయ కూలీలకు ప్రస్తుతం నారువేత పనులు రావడం తో డిమాండ్ పెరిగింది. ఒక్కసారి గా అన్నదాతలు నారువేతలు వేస్తుండటం తో కూలీల కొరత ఏర్పడింది. దీంతో రైతులు పక్క రాష్టాల నుంచి వ్యవసాయ కూలీలను తీసుకొని వచ్చి తమ పనులు చేయించుకుంటున్నారు.

# సమాజహితం కోసం కృషి చేయండి

- నైతిక విలువలతోనే ఉన్నతస్థానాలు
- పెద్దపెద్ద కలలు కనండి...పట్టుదల, సంకల్పంతో నెరవేర్చుకోండి
- లక్ష్య సాధనకు అహర్నిశలు శ్రమించండి
- డిగ్రీలు వ్యక్తిగత యోగ్యతకు నిదర్శనం...సమాజానికి సేవ చేయడం ఒక సోపానం
- విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్
- పట్టాలు అందుకున్న విద్యార్థులను అభినందించిన గవర్నర్
- 'న్యాక్ -ఎ గేడ్' పొందడం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి గర్వకారణం





**నెల్లూరు / వెంకటాచలం (మేజర్ న్యూస్)** విద్యార్థులందరూ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూ సమాజహితం కోసం కృషిచేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8, 9 స్నాతకోత్సవ వేడుకలు గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి అబ్దుల్ నజీర్ అధ్యక్షతను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రక్షణ మంత్రిత్వశాఖ సైంటిఫిక్ అడ్వయిజర్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, ఉన్నతవిద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణులు డా.ఇ.సి. వినయ్‌కుమార్‌కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నుంచి గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.

తొలుత యూనివర్శిటీ ప్రగతి నివేదిక, కార్యాచరణ ప్రణాళిక నివేదికను వైస్ ఛాన్సలర్ జి.ఎం.సుందరవల్లి క్లుప్తంగా వివరించారు. అనంతరం గాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, రీసెర్చ్ స్కాలర్లులకు డిగ్రీ పట్టాలు, గోల్డ్ మెడల్స్‌ను గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి అభినందించారు

మిగతా 2లో




శ్రద్ధాంజలి
ఎందరినో భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది,
అందరి ప్రేమానురాగాలను పొందిన
కీ॥శే॥ సూరా పెద్ద నరసారెడ్డి గారు
తేది: 07-05-2024 మంగళవారం స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుమార్తె - అల్లుడు
పంగా విజయలక్ష్మి - వెంగళరెడ్డి
మనుమడు - మనుమరాలు :
పంగా శివారెడ్డి - ఉషాబాను
మనుమరాలు - మనుమడు :
కుడుముల ప్రవీణ - చైతన్య
(కుటుంబ సభ్యులు)
కీ॥శే॥ సూరా పెద్ద నరసారెడ్డి గారు
రిటైర్డ్ టీచర్
వెంగళరావునగర్, కావలి.

## నెల్లూరు నియోజకవర్గం

### దేవర పాలెం నెల్లూరు రూరల్. వేదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** వేదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనసేన మద్దతుదారు మావిళ్ళ భార్గవ్ మరియు ఇతర జనసైనికులు కలిసి మంగళవారం స్వామివారిని దర్శనం చేసుకుని ప్రజా ప్రభుత్వం ఏర్పడి కిషోర్ అంతా మంచే జరగాలని రానున్న రోజుల్లో ప్రతి పల్లెకు జనసేనాని ఆశయాలను తీసుకెళ్లాల్సిందిగా వారి కుటుంబ సభ్యుల,గ్రామస్థుల మద్దతు కోరిన జనసేన పార్టీ శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్

### శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి యందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత వైద్య శిబిరం.




**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):**శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భముగా నరసింహకొండ యందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నెల్లూరు జిల్లా శాఖ 22.05.2024 తారీకున ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. రెడ్ క్రాస్ వైద్య శిబిరమును వచ్చిన అనేకమంది భక్తులకు ప్రధమ చికిత్స, వారికి ఉన్నటువంటి వ్యాధులకు రెడ్ క్రాస్ ఏ.ఆర్.వి. క్లినిక్ వైద్యుడు వి. రమణయ్య సలహాలను , మందులను ఉచితముగా ఇవ్వడం జరిగినది. దాసరి రాజేంద్రప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా శాఖ మేనేగింగ్ కమిటీ మెంబెర్ వైద్య శిబిరమునకు వచ్చినటువంటి భక్తులకు కూరగాయల మార్కెట్ వద్ద ఉన్నటువంటి రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాప్ నందు అతి తక్కువ ధరకు మందులను అందించడం జరుగుతుందని, అంబులెన్స్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అవసరమైన వారు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ వాలంటీర్స్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని భక్తులకు సేవలను అందించారు.

# సమాజహితం కోసం కృషి చేయండి





. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒక లక్ష్యం నిర్దేశించుకుని ఆ లక్ష్యం నెరవేరేందుకు సంకల్పం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. పెద్ద కలలు కనడానికి సంకోచకూడదని, బయట ప్రపంచంలో మీ కోసం ఎదురుచూసే అపరిమితమైన అవకాశాలు, అపరిమిత సామర్థ్యాలను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రయాణం సాగించాలన్నారు. మీరు సాధించిన డిగ్రీలు మీ వ్యక్తిగత యోగ్యతకు నిదర్శనమని, సమాజానికి సేవ చేయడానికి ఒక సోపానమన్నారు. కరుణ, సమగ్రత, గౌరవాన్ని నొక్కి చెప్పే సాంప్రదాయ విలువలను విద్యార్థులందరూ స్వీకరించాలని, మీరు ఈ విలువలకు కట్టుబడి ఉండటం మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవప్రదంగా ఉంటుందన్నారు. గత పదిహేనేళ్లుగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సమాజానికి సేవ చేయడంలో విశేషమైన పురోగతిని సాధించిందని, విద్యార్థుల జీవితాల్లో సానుకూల పరివర్తనను తీసుకురావడానికి అవసరమైన నైపుణ్యాలతో శక్తివంతం చేయడం, వివిధ ఔట్రీచ్, కమ్యూనిటీ, విస్తరణ కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయం స్పష్టమైన ప్రభావాన్ని చూపిందన్నారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో, విభిన్న రంగాలలో భాగస్వామ్యానికి అవకాశాలను అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా విశ్వవిద్యాలయం సామాజిక పురోగతికి తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. 'సత్యం జ్ఞానమనంతం' అనే దాని నినాదాన్ని నిజం చేస్తూ విశ్వవిద్యాలయం తన సేవలు విస్తరిస్తుందని గవర్నర్ ప్రసంశించారు. అత్యుత్తమ న్యాక్ ఎ గ్రేడును యూనివర్శిటీ పొందడం గర్వకారణమని, యూనివర్శిటీ అధ్యాపకులను గవర్నర్ అభినందించారు.

**డిజిటల్ విప్లవంతో సరికొత్త మార్పులు......**

డిజిటల్ విప్లవం విద్యతో సహా మన జీవితంలోని ప్రతి అంశాన్ని మార్చివేసిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఈ డిజిటల్ యుగంలో పోటీతత్వం ఉండటానికి ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా డిజిటల్ పరివర్తన సాంకేతికతలను, కృత్రిమ మేధస్సును స్వీకరించాలన్నారు. విద్యార్థులకు వారి భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా ఉన్నతమైన నాణ్యతతో కూడిన విద్యను అందించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. నాణ్యమైన విద్యను పొందలేని మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఇది చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులందరికీ సమాన విద్యావకాశాలను అందించడానికి ఆన్లైన్ బోధన, ఇ-లెర్నింగ్ సిస్టమ్ల వంటి డిజిటల్ ప్లాట్ఫారమ్ల సాంకేతికతను ఉపయోగించడం చాలా అవసరమన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్, కాలేజ్-టు-విలేజ్, ల్యాబ్ టు ల్యాండ్, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలతో సహా సామాజిక ఔట్రీచ్ ప్రోగ్రామ్లు విశ్వవిద్యాలయంలో ప్రతి ఏడాది నిర్వహించడం అభినందనీమన్నారు. యూనివర్సిటీ-ఇండస్ట్రీ వర్క్షాప్ల ద్వారా విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని గవర్నర్ ప్రసంశించారు.

**యూనివర్శిటీలో మౌలిక వసతులు భేష్....**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో అత్యాధునిక భవనాలు, ఆధునిక హాస్టళ్లు, ఆకట్టుకునే మెయిన్ గేట్ ఆర్చి, చక్కగా నిర్వహించబడుతున్న అంతర్గత రహదారులతో సహా ఉన్నతస్థాయి మౌలిక సదుపాయాలు చాలా బాగున్నాయని, యూనివర్శిటీ అంకితభావానికి ఇవి నిదర్శనమన్నారు. లైబ్రరీలోని వీధి దీపాలు, వాటర్ హీటర్లు కంప్యూటర్ల కోసం సౌరశక్తిని ఉపయోగించడం, అలాగే స్మార్ట్ క్లాస్ రూమ్ల ఏర్పాటు, ఆర్ఎఫ్ఐడి, ఐఎల్ఎంఎస్తో లైబ్రరీని డిజిటలైజేషన్ చేయడం వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల కోసం సౌకర్యాలను నిర్మించడంలో, శక్తి పరిరక్షణ చర్యలను అమలు చేయడంలో విశ్వవిద్యాలయం కృషి, సాంకేతికత ప్రశంసనీయమన్నారు.

**గత రెండేళ్లలో గొప్ప విజయాలు సాధించిన విఎస్యు.....**

గత రెండు సంవత్సరాల్లో సాధించిన విజయాల శ్రేణి అంచనాలను మించడమే కాకుండా విక్రయ సింహపురి విశ్వవిద్యాలయం శక్తివంతమైన విద్య, పరిశోధన ప్రకృతి దృశ్యాన్ని ప్రతిబింబిస్తుందని గవర్నర్ అన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం, వారి విద్యా నైపుణ్యాన్ని సులభతరం చేయడం కోసం అత్యాధునిక భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన చర్యలు తీసుకుందని గవర్నర్ పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యార్థుల అంకితభావం, కృషి జీవితంలో ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకోవడానికి దోహదం చేశాయని, జ్ఞానం, నైపుణ్యాలు, విలువలతో మీరు ఖచ్చితంగా ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని చూపగలరని గవర్నర్ విద్యార్థులతో అన్నారు. యువ గ్రాడ్యుయేట్లు మీ సాధనలో పట్టుదల కలిగి ఉండి, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ ఈ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం నుండి పొందిన జ్ఞానాన్ని ఎల్లప్పుడూ వినయంగా ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. తొలుత గవర్నర్ అబ్దుల్ నజీర్ను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ జిఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రారెడ్డి ఘనంగా సత్కరించారు.

**గవర్నర్కు ఘన స్వాగతం......**

విక్రమ సింహపురి యూనివర్శిటీ 8, 9 స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు యూనివర్శిటీకి విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్కు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, రిజిస్ట్రారు రామచంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు. అనంతరం యూనివర్శిటీ ప్రొఫెసర్లతో గ్రేస్ మీటింగ్లో గవర్నర్ గ్రూప్ ఫొటో దిగారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, నుడా వీసీ బాపిరెడ్డి, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు చోట్ల కార్డన్ సర్చ్

**-ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్**

**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**జిల్లాలోని పలు ప్రాంతాల్లో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె ఆరి ఫ్ హారీఫ్ తెలిపారు. సరైన పత్రాలు లేని 14 బైకులు స్వాధీనం, 15 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో ని ఉదయగిరి, ఉలవపాడు, వి వి పాలెం, కలిగిరి, దుత్తలూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు చెప్పారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు చెప్పారు.ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. ప్ర త్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు, ఉపేక్షించేది లేదని



హెచ్చరించారు.ఆయా పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించారు.

# కోవూరు నియోజకవర్గం

## రైతులకు అవగాహన సదస్సు




**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-**బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి ఎం. సురేందర్ రెడ్డి భూసార పరిరక్షణకు రైతులకు అవగాహన సదస్సు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఇందుకోసం పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలలో రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను అందిస్తున్నారని తెలిపారు. జీలుగ కేజీ రూ.44 లకు,జనుము 44 రూ. లకు, పిల్లి పెసర 67 ర్లు లకు అందిస్తున్నామని వెల్లడించారు. రైతులందరూ వీటిని తీసుకోవాలని సూచించారు. ఎడగారులో పంట పొలాలన్నీ ఖాళీగా ఉన్నందున వీటి సాగు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి . అనిత ,బి .పవన్ కుమార్ మరియు రైతుల పాల్గొన్నారు.

## జీవవైవిధ్యమే జగతికి శ్రీరామరక్ష



**బుచ్చిరెడ్డిపాలెం మేనేజర్ న్యూస్:-** జీవవైవిధ్యమే జగతికి శ్రీరామరక్ష అని గ్రంధాలయ అధికారిణి కే.మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా నేడు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించి, పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మడ అడవులు, చిత్తడి నేలలు, సరస్సులు, సముద్రాలు కాపాడుకోవడం ద్వారా మాత్రమే జీవవైవిధ్యాన్ని రక్షించుకోగలమని తెలిపారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టి పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భావితరాలకు మనుగడ అని పేర్కొన్నారు. జీవవైవిధ్యంపై వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామాక్షితాయికి బంగారు హారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లకు బుధవారంకడప వాస్తవ్యులు శ్రీమతి హెచ్ శ్రీలక్ష్మి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 63 గ్రాములు 160 మిల్లీ గ్రాముల విలువైన బంగారు లాంగ్ హారం భక్తి తో సమర్పించారు. ఈ సందర్భముగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావర్ఘుల గిరికృష్ణ దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం దాతలను శ్రీవార్ల తీర్థ ప్రసాదములు అందజేశారు.

# కన్నుల పండుగగా నృసింహుని జయంతి





**-సింహవాహనంపై దేవదేవుడు**

**-భక్తులతో పోటెత్తిన కోన**

**-వైభవంగా గరుడసేవ**

**-నేడు శ్రీవారి తిరుకళ్యాణము**

**రాపూరు మేజర్ న్యూస్** : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో జరుగుతున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజు శ్రీవారికి అత్యంత ముఖ్యమైనది జయంతి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా ఉదయం హోమశాలలో విశేషహోమాలను నిర్వహించిన అనంతరం శ్రీవారిని సింహవాహనం పై కొలువుదీర్చి యోగనృసింహ అవతారంలో అలంకరించి సింహవాహనసేవ, ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మద్యాహ్నం శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలోకి వెంచేసుకుని పాలు, పెరుగు, తేనె, శుద్దిజలాలు, సుగంధ ద్రవ్యాలు, పంచాంమృతం, కొబ్బరి జలము తదితర వాటిలో స్నపన తిరుమంజనము వేదపండితుల మంత్రోత్సారణ నడుమ వైభవంగా నిర్వహించారు. రాత్రి శ్రీవారి అలంకార మండపంలో శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామికి ప్రీతికరమైన బంగారు గారుడవాహనం పై కొలువుదీర్చి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలు, పట్టువస్త్రాలతో అలంకరించి భక్తకోటి గోవింద నామస్మరణ నడుమ బంగారు గరుడవాహనసేవ, అనంతరం కోనలోని నాలుగు తిరుమాడ విధుల్లో క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా పెంచలకోన క్షేత్రం భక్తులతో ఓటెత్తింది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సాగర్ బాబు, ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చకులు శశి స్వామి, బాలాజీ స్వామి, మల్లికార్జున స్వామి, ప్రసాద్ స్వామి, వర్ధన్ స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలలో నేడు**

ఉదయం మూడు దేవస్థానాలలో పూలంగిసేవ, 9-35 గంటలకు శ్రీవారి తిరుకళ్యాణము, సాయంత్రం రథోత్సవము, రాత్రి 9 గంటలకు గజావాహనోత్సవము, 11 గంటలకు ఏకాంతసేవ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి.

# వైభవంగా వేదగిరి నరసింహస్వామి కళ్యాణం మహోత్సవం







## - హాజరైన వేలాదిమంది భక్త జనం

– **నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు బుధవారం రాత్రి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది. కళ్యాణ మహోత్సవమును చూసేందుకు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది భక్త జనం హాజరయ్యారు. దేవస్థాన ప్రతినిధులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేశారు. అంతకుముందు దేవస్థానంలో ఉదయం

గజ వాహన సేవ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు శభాస్కరా చార్యులు గారి ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య వైభవంగా జరిగాయి .కళ్యాణోత్సవం సంధర్బంగా స్వామి వారిని ఉభయ దేవేరులతో ప్రత్యేక పుష్పాలంకరణ గావించి మంగళ వాయిద్యం ల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.కళ్యాణం తిలకించుటకు ఆదిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. అనంతరం స్వామి వారు గజ వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. పూలంగి సేవ ఉభయ కర్తలు గా ములుమూడి హైమావతమ్మ నెల్లూరు ,కళ్యాణ ఉత్సవం ఉభయ కర్తలుగా పల్లంరెడ్డి గోపాల్ రెడ్డి కుమారులు, గజవాహాన సేవ ఉభయ కర్తలు గా బండి లచ్చరెడ్డి కుమారులు ,పల్లం రెడ్డి పట్టాబి రామిరెడ్డి కుమారులు,ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి గార్లు పొట్టే పాళెం ,వాకాటి బ్రదర్స్ బట్టేపాటి బ్రదర్స్ వ్యవహరించారు. ఈ పూజ కార్యక్రమాలో కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ , అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అనుశ్రుతి ఆర్కెస్ట్రా కళ్యాణ అనుబంధ అన్నమా ఛార్య కీర్తనలు శ్రీ వేంకటేశ్వర నాట్య మండలి ఏ వి యస్ కోటేశ్వర రావు రామ బ్రహ్మ రెడ్డి చే సత్య హరిశ్చంద్ర పూర్తి నాటకం భక్తులను అలరించాయి.

సూర్య
www.suryaa.com
గురువారం 23 మే 2024

# సోమశిల ఇండోర్ స్టేడియం పనులకు మోక్షమెప్పుడో



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల లోని గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం పనులు అసంపూర్తిగా ఆగి ఉన్నాయి. 2018లో సుమారు 5 కోట్ల రూపాయల ప్రతిపాదిత వ్యయంతో పనులు ప్రారంభం అయ్యాయి. ఆదిలో పనులు వేగంగా సాగాయి. జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ విభాగంలోని ప్రత్యేక శాఖ నిర్మాణాలను పర్యవేక్షిస్తూ వచ్చింది. కేవలం ఒక కోటి 73 లక్షల రూపాయల పనులు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన పనులకు సదరు గుత్తేదారుకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు ఆగిపోవడంతో నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. స్టేడియం పూర్తి అయితే మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఓ సరైన ప్రోత్సాహక వేదికగా విరాజిల్లేది. సోమశిల గురుకుల విద్యార్థులు గతంలో పలుమార్లు రాష్ట్రస్థాయికి వివిధ క్రీడా విభాగాలలో ఎంపికై ఉన్నారు. సాధారణ విద్య కంటే వ్యాయామ విద్యలో పాఠశాల విద్యార్థులు బాగా రాణిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. అసంపూర్తి నిర్మాణ పనులు ముందుకు సాగేందుకు గిరిజన గురుకుల శాఖ ప్రత్యేక చొరవ చూపిన దాఖలాలు లేవు అన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా గురుకుల జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఆ దిశగా దృష్టి సారించాలని సర్వత్ర కోరుతున్నారు.

# పోలింగ్ రోజు వైసీపీ నేతల దౌర్జన్యాలపై టీడీపీ ఫిర్యాదు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ పరిధిలోని వెంగళరావు నగర్ బూత్ నెంబర్ 148లో నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి తనపై దౌర్జన్యం చేశారని, ఓటర్ లిస్టులను చించివేసి, నీ అంతు చూస్తాం అంటూ తెలుగుదేశం పార్టీ ఏజెంట్ ను బెదిరించారని 148వ పోలింగ్ బూత్ టిడిపి ఏజెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అలాగే బొల్లినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న మున్సిపల్ యూపీ స్కూల్లో టిడిపి ఏజెంట్ ఉన్న శివ అనే వ్యక్తి పై వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యం చేశారని, ఓటర్ లిస్ట్ చించి వేసి బయటకు వస్తే అంతు తేలుస్తామంటూ హెచ్చరించారని ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.. అలాగే 21వ డివిజన్ బీవీనగర్ 184, 185, 186 బూత్ ల్లో స్థానిక కార్పొరేటర్ మొయిల్ల గౌరీ, మొయిల సురేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఏజెంట్ల పై దౌర్జన్యం చేశారని, తమను బెదిరించారని ఈ మేరకు తెలుగుదేశం పార్టీ ఏజెంట్లు టిడిపి నేతలు నెల్లూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారి తక్షణ స్పందించి వెబ్ కాస్టింగ్ ను పరిశీలించి దౌర్జన్యం చేసిన వైసిపి నేతలపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు కోరారు.

# ఆమడదూరమేగి తిలకించిన తోలుబొమ్మలు



**-దేశ,విదేశాల్లో ప్రదర్శనలు**

**-కనుమరుగవుతున్న కళారూపాలు**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పసందైన వినోదం అందించే ఏకైక జానపద కళాప్రదర్శనలు తోలుబొమ్మలాటలు అని అలనాడు విశేషాదరణ పొందిన ఆ ప్రదర్శనలు నేడు ఆదరణ తగ్గి తెరమరుగవుతున్నాయి. నాడు గ్రామసీమల్లో తోలుబొమ్మలాటలు ప్రదర్శిస్తుంటే ఆమడ దూరం వెళ్ళి చూసేవారని చెబుతుంటారు. నేటి సినిమాల స్పీడుకు నాటి కళలు తట్టుకోలేకపోతూ కనుమరుగవుతున్నాయి. ఏనాటికైనా గత వైభవం రాకపోతుందా, ఆదరణ లభించకపోతుందా అన్న ఆశ మాత్రం తోలుబొమ్మలాట కళాకారుల్లోనే కాకుండా రంగస్థలం, వీధిభాగవతాలు తదితరలా కళాకారుల్లో మెండుగా ఉంది. గతంలో ఒంటెద్దుబండ్లు గ్రామాలకు వస్తున్నాయంటే గ్రామాల్లో ఒకటే సంబరం.... వారు ఖచ్చితంగా తోలుబొమ్మలాట కళాకారులేనని పిల్లల్లో ఆనందం, పెద్దల్లో అభిలాష..... కళాకారులు గ్రామాల్లో తమదైన శైలి, భాషతో మాట్లాడుతుంటే అదో వింత. ప్రొద్దుగూకితే వారు ప్రదర్శన ఏర్పాటు చేసే చోటకు జనాలు గుంపులుగా చేరుతుంటారు. రాత్రంతా కంటిపై కునుకు లేకుండా ప్రదర్శనలు తిలకిస్తుండేవారు. ఆ వినోదంతో ఉప్పొంగిపోయేవారు. తెల్లగా తెల్లారక రాత్రంతా కూర్చునేందుకు తెచ్చుకున్న మంచాలను నెత్తినపెట్టుకొని ఇళ్ళకు వెళుతుండేవారు. ఇది నాటి తోలుబొమ్మలాటల ప్రదర్శనలకున్న ఆదరణ. ఆ కళాకారులకు లభించే ప్రాధాన్యత. జిలుగువెలుగుల వెండితెరపై వంపుసొంపుల తారల వయ్యారాలతో వేగమైన మత్తెక్కించే పాటలతో ఉద్రిక్తత కల్పించే ఫైటింగ్‌లతో అదునాతన సాంకేతిక జిమ్మిక్కులతో సాగుతున్న నేటి సినిమా(య) వినోదం నేటి ప్రజల్లో ఆదరణగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోనే కాక దేశవిదేశాల్లో కూడా ప్రదర్శినలిచ్చి విశేషాదరణ పొందిన తోలుబొమ్మలు నేడు కనుమరుగైపోగా గగనసీమలో విహరించిన బొమ్మలాట కళాకారులు నాడు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు తదితర ప్రముఖులచేత పురస్కారాలు, ప్రశంశలు అందుకున్న కళాకారులు నేడు పూటగడవడమే కష్టంగా మారి జీవనపోరాటం చేస్తున్నారు. కర్రలతో స్టేజి ఏర్పాటు చేసి ముందువైపు పలుచటి తెల్లని పంచెలను తెరగా అమర్చి లోపలినుండి బొమ్మలను ఆతెరకెక్కించి ఆ కళాకారులే వాయిద్యం, మాటలు, గేయాలాపన చేస్తూ రామాయణం, మహాభారతం, మహాభాగవతం ఇత్యాది వృత్తాంతాలను ఘట్టాలుగా కథలుగా ప్రదర్శిస్తుంటే జనాలు ఉర్రూతలూగేవారు. 225సంవత్సరాల క్రితం మహారాష్ట్రనుండి ఆంధ్రప్రదేశ్‌కు వసలవచ్చారని చెప్పబడుతున్న తోలుబొమ్మలాట కళాకారులు మేక, గొర్రెల చర్మంతో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, రావణాసురుడు, సీతమ్మ, ఆంజనేయస్వామి, అర్జునుడు ద్రౌపది తదితర అన్ని పాత్రలను చర్మంతో బొమ్మలు(విగ్రహాలు) చేసి ప్రదర్శనలకు వినియోగించేవారు. ఆబొమ్మలను రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా రూపొందించేవారు. తెరపై బొమ్మలు ఉంచి లోపలనుండి వాటిని పాత్రోచితంగా కదిలిస్తూ వారే మాటలు,గేయాలు ఆలపిస్తూ సంగీతం సమకూరుస్తూ అందరినీ అలరింపజేసేవారు. తెలుగుసామెతలు, సుడికారాలు,సంభాషణలు గ్రామీణులను ఆకట్టుకునే మాండలిక విధానంలో ఊరూరా ప్రదర్శనలిస్తుండేవారు. కడప, అనంతపురం, కాకినాడ, బద్వేలు, చెన్నంపల్లి, నెల్లూరు జిల్లాలోని డి.సి.పల్లి, నువ్వురుపాడు, బోయలచిరువెళ్ళ, లింగంగుంట, మినగల్లు, రేవూరు, శంకరనగరం, తాతిరెడ్డిపల్లి, నబీనగరం, గుండువారిపల్లి, ఓబులాయపల్లి, తదితర పట్టణాల్లో, గ్రామాల్లో తోలుబొమ్మలాట కళాకారులున్నారు. వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రాచీనకళలుగా తోలుబొమ్మలాటల ప్రదర్శనలకు డెన్మార్క్, టోక్యో, హీరోషిమా, ఇస్తాంబుల్, హాంకాంగ్, అమెరికా, రష్యాలతోపాటు ముంబాయి, ఢిల్లీ, చైన్నై, హైదరాబాదు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ప్రదర్శనలిచ్చి అమెరికా అధ్యక్షుడు, భారత ప్రధానమంత్రి, వివిధ దేశాల అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు మర్రిచెన్నారెడ్డి, భవనం వెంకట్రామ్, నందమూరి తారకరామారావు, కోట్ల విజయభాస్కరరెడ్డి, తదితర ప్రముఖులచే ప్రశంశించబడి, సత్కరించబడి పలు పురస్కారాలు కూడా అందుకున్నారు. నేడు వారి కళలకు ఆదరణ గణనీయంగా తగ్గడంతో కూలినాలీ పనుల ద్వారా జీవనపోరాటం సాగిస్తున్నారు. ఈ కళాకారులు చర్మంతో బొమ్మలు ఆకర్షణీయంగా తయారు చేయడం వెన్నతోపెట్టిన విద్యగా ఉంటుంది. డిసిపల్లిలో శతాబ్దంపాటు తోలుబొమ్మలాట కళ విరాజిల్లడంతోపాటు అక్కడ కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో తోలుబొమ్మల తయారీకేంద్రం కూడా ఉండేది. ఆదిలో ఒక బొమ్మ 50రూపాయలకే తయారయ్యేదని, నేడు వేలరూపాయలకు చేరిందని చెబుతుంటారు. నేడు తమ ప్రదర్శనలు తిలకించేవారే లేరని, తాము వృత్తి కళాకారులుగా కొనసాగుతూ ఇతరత్రా పనులు చేతకకుండా ఉండగా నేడు అనివార్యమై పొట్టకూటికై కూలీపనులు చేసుకుంటున్నామని దయనీయమై తమ గోడును విన్నిస్తున్నారు. ఈపరిణామాలతో నువ్వురుపాడుకు చెందిన వనపర్తి ఆంజనేయులు, వెంకట్రాద్రి, మినగల్లుకు చెందిన కొమార శ్రీహరి, తదితరులు హార్మోనిస్టులుగా తర్ఫీదు పొంది జీవనం సాగిస్తున్నారు. నాలుగేళ్ళ క్రితం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారానికి తోలుబొమ్మలాట కళాకారులకు అవకాశమిచ్చారు.

# ఆత్మకూరు నియోజకవర్గం





**సంగం,మేజర్‌న్యూస్:** ఈ రోజు సంగం మండలం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని గ్రామము ల గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ రెవెన్యూ సహాయకులు అందరికీ సమావేశము ఏర్పాటు చేసి వారికి సంభందించిన గ్రామములలో పోలింగ్ తదుపరి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు వహించవలసినదిగా తెలియచేయుచు తగిన ఆదేశములు జారీ చేయడమైనది

## సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించండి.

## చీఫ్ సూపరింటెండెంట్లకు ఆర్ ఐ ఒ ఆదేశాలు.



**నెల్లూరు ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్):** ఈనెల 24 నుండి జిల్లాలోని 51 పరీక్షాకేంద్రాలలో ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఈరోజు నెల్లూరులోని కె ఎ సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన చీఫ్ సూపరింటెండెంట్లు , కస్టోడియన్ల సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు ఆదేశించారు. ఈ పరీక్షల నేపథ్యంలో చోటుచేసుకున్న వివిధ మార్పులు గురించి ఆయన సమావేశంలో విపులంగా వివరించారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్లు, ఫర్నిచర్ ,వంటి కనీస వసతులపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గత మార్చి పరీక్షలు తర్వాత ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షా విధానంలో చేపట్టిన మార్పులను గమనించి తదనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు దీనదయాళ్, వేణుగోపాల్, కొండయ్య లతో బాటు పరీక్షా కేంద్రాల చీఫ్ మరియు అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, కస్టోడియన్లు , ఆర్ ఐ ఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం పరీక్షా సామాగ్రిని సంబంధిత కేంద్రాలకు అందజేశారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## గంగిరెడ్డి పాలెం మీదుగా కొండాపురం కు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి

**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి డిపో నుండి వింజమూరు గంగిరెడ్డిపాలెం మీదుగా కొండాపురం వెళ్లే బస్సు సౌకర్యాన్ని కల్పించవలసిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు ఉదయగిరి దుత్తలూరు వింజమూరు గంగిరెడ్డిపాలెం తెల్లపాడు కొండాపురం కు వెళ్లేందుకు ఆర్టీసీ అధికారులు పరిశీలించాలి ఈ మార్గంలో అనేక గ్రామాల ప్రజలకు అనువైన సౌకర్యం ఏర్పడుతుంది ఈ గ్రామాల నుండి వందల మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్తూ ఉంటారు వారికి ఆటోలలో ప్రయాణించి వెళ్ళాలంటే తీవ్ర అసౌకర్యంగా ఏర్పడుతుందని అంతేకాకుండా ఆటోవాలాలు సమయానికి తీసుకు వెళ్ళకుండా ఉంటారని పాఠశాలకు సమయానికి వెళ్ళ లేక పోతున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు ప్రతిరోజు వందల మంది ప్రయాణికులు ఆటో లో ప్రయాణిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు కొన్ని సందర్భాలలో పండుగ సమయాలలో అధిక ఆదాయం తెచ్చే ఈ మార్గాన్ని ముందస్తుగా పరిశీలించి పరిస్థితులను పరిగణలోకి తీసుకుని కేవలం ఉదయం మధ్యాహ్నం సాయంత్రం మూడు సమయంలోనైనా సర్వీసును నడిపినట్లు అయితే ఎంతో మంది కి అనుకూలంగా ఉంటుందనిఆయా గ్రామాల ప్రజలు భావిస్తున్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





**నెల్లూరు, (మేజర్ న్యూస్)** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ కూడా పాల్గొన్నారు.

# పంచాయితీ అభివృద్ధికి నిరంతర కృషి









### -సర్పంచ్ మల్లీశ్వరి

**వింజమూరు మేజర్ న్యూస్**పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వింజమూరు మండలం శంఖవరం గ్రామపంచాయతీ సర్పంచ్ బి మల్లీశ్వరి తెలియజేస్తున్నారు ఈమె 2021 సంవత్సరం ఫిబ్రవరి నెలలో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు నాటి నుండి పంచాయతీ ప్రజల సౌకర్యం కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు పంచాయితీకి నిధులు లేకున్నా ప్రభుత్వ పరంగా సహకారం లేకపోయినా ప్రజలకు ఏదో సేవ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు తన భర్త ప్రోత్సాహంతో గ్రామస్తుల సహకారంతో ఉన్నంతలో అభివృద్ధిని సాగిస్తున్నట్లు తెలుస్తోంది పంచాయతీ పరిధిలో శంఖవరం వెంకటాద్రిపాలెం గ్రామాలు ఉండగా ఆయా గ్రామాలలో ఏ చిన్న సమస్య ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్నాలను పొందుతుంది శంఖవరం గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసి నేటి సమస్య లేకుండా చేయడం జరిగింది. అదేవిధంగా వెంకటాద్రిపాలెం గ్రామంలో మరమ్మత్తుల గురి అయిన వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి ఆ గ్రామంలో కూడా త్రాగునీటి సమస్య లేకుండా చేశారు అంతేకాకుండా శంకవరం వెంకటాద్రిపాలెం గ్రామాలలో ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో సిసి రోడ్లు ఏర్పాటు చేశారు అంతేకాకుండా ఆయా గ్రామాలలో వీధి దీపాలు ఏర్పాటు చేసి చీకటి సమయాల్లో సౌకర్యాన్ని కల్పించడం జరిగింది అంతేకాకుండా మురుగునీటి కాలువలు ఏర్పాటు చేసి మురుగనీరు సక్రమంగా పోయేలా చేశారు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉన్నట్లయితే ప్రజలకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడకుండా ఉంటాయని వారు ప్రయత్నం చేశారు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు ఆయా గ్రామాలలో చిన్న చిన్న పనులను నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వ పరంగా సహాయం లేకపోయినా కొంతమేర ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పంచాయతీ పరిపాలనను ముందుకు తీసుకెళుతున్నట్లు వారు తెలిపారు రాబోయే రెండు సంవత్సరాలు కాలంలో ప్రభుత్వ నిధులు మంజూరైనట్లయితే పంచాయతీ అభివృద్ధి చక్కగా జరుగుతుందని ప్రజల సమస్యలన్నీ తీరిపోతాయని తెలిపారు

# మేకపాటి రాజన్న గెలుపు ఖాయం..

### 25 వేల ఓట్ల మెజారిటీతో గెలుపు..

### మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్ :-** ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు ఖాయమని జలదంకి మండలకన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి 25 వేల ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించనున్నారని జోష్యం పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్షగా ఉన్నాయని ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డికి మద్దతు పలికారన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 పైచిలుకు స్థానాలలో విజయం సాధించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రెండవసారి వచ్చేనెల తొమ్మిదవ తేదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేశారని అదేవిధంగా ఆ నవరత్నాలు పథకాలను తిరిగి మరల మేనిఫెస్టోలో ఉంచి వాటి ద్వారానే ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని ఆ కష్టాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని ఆ నిధులు సరిపోవని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లే ఉదయగిరి నియోజకవర్గం మెట్ట ప్రాంతమని ఆ ప్రాంతంలో సమస్యలు అధికంగా ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించాలంటే ప్రతి సచివాలయానికి మరో 20 లక్షల రూపాయలు నిధులు అవసరమని అడిగి మొత్తం 40 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించిన ఏకైక నాయకులు మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆ నిధులతో సచివాలయ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రోడ్ల సమస్య తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేశారన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎటువంటి వివాదాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని గుర్తు చేశారు కనుక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి దీమా వ్యక్తం చేశారు.

# భూసార పరిరక్షణ పై అవగాహన సదస్సులు



**ఉదయగిరి మేజర్ న్యూస్.**భూసార పరిరక్షణ మీద అవగాహన సదస్సుల భాగంగాబుధవారం ఉదయగిరి మండలంలోని గండిపాలెం, గుడినర్వ మరియు అప్పసముద్రం రైతు భరోసా కేంద్రం పరిధిలో భూసార పరిరక్షణ మీద అవగాహన సదస్సులను నిర్వహించి ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ నెల 28వ తేదీ వరకు ఉదయగిరి మండలంలో గల వివిధ రైతు భరోసా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రసాయన ఎరువులు నుండి పంట భూమిని సంరక్షించుకోవడం ప్రతి రైతు యొక్క బాధ్యత దీనికిగాను ప్రతి ఒక్క రైతు తన పొలంలలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం నానో ఎరువుల వాడకం పచ్చ రొట్టె ఎరువులు వాడకం సహజసిద్ధమైన ఎరువుల వాడకం మరియు జీవ సంబంధిత ఎరువులు వాడటం ఎంతో అవసరం. దీనివలన మన భూమి ఆరోగ్యాన్ని కాపాడుకొనడంతోపాటు మన ఆరోగ్యాన్ని మరియు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించగలము. దీనిలో భాగంగా భూసార పరిరక్షణ కొరకు రైతులకు పచ్చరొట్ట ఎరువుల విత్తనాలను 50 శాతం సబ్సిడీ మీద అందజేయడం జరుగుతుంది. దీనికి గాను రైతులు తమ పొలం పాస్ బుక్కు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో రైతు భరోసా కేంద్రం నందలి గ్రామ వ్యవసాయ మరియు ఉద్యమ నాయకులను సంప్రదించి రిజిస్టర్ చేసుకుని పొందవచ్చును. సబ్సిడీ మినహాయించి రైతు చెల్లించవలసినది జనుములు, జీలుగలు 10 కేజీలు చొప్పున 440/- రూపాయలు మరియు పిల్లి పెసర 8 కేజీలు 536/- రూపాయలు మాత్రమేరైతు లు ఈ అవకాశాన్ని వినియోగించు కో వలన్నారు.

# కావలి నియోజకవర్గం

## విద్యుత్తు మోటర్లు ధ్వంసం.





**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని ముసలారెడ్డి గుంట వద్ద ఉన్న చేపల గుంతల వద్ద ఉన్న విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం ధ్వంసం చేశారు ఈ మేరకు బాధిత రైతు, టిడిపి నాయకుడు సత్య వోలు సత్యం రెడ్డి మాట్లాడుతూ అనుమతులతో చేపల సాగు చేస్తున్నానని తెలిపారు గత మూడు సంవత్సరాల నుంచి చేపల సాగు ద్వారా జీవనం సాగిస్తున్నారని అయితే ఇంతవరకు తమ చాపలగుంట వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగలేదని గుర్తు చేశారు అయితే ఈరోజు ఏకువ జామున గుర్తు తెలియని వ్యక్తులు తనపై రాజకీయ కక్షతో తమ చేపల గుంతల వద్ద ఉన్న విద్యుత్ మోటార్లు వైర్లు ఏరియేటర్లు పైపులు ను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి రాజకీయ కక్ష సాధింపులు చేయటం మంచిది కాదని ఆయన హితవు పలికారు దీనిపై విడవలూరు పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు.

## ఘనంగా అన్నమయ్య జయంతి.



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )** పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలు బుధవారం నెల్లూరు నర్తకి సెంటర్లో కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఘనంగా నిర్వహించింది. పామర్లకు సామాన్యులకు తన సంకీర్తనల ద్వారా చైతన్యం కలిగించిన మహోన్నత వ్యక్తిని వక్తలు కొనియాడారు. 32వేల సంకీర్తనలు రాసిన అన్నమయ్య నాటికి నేటికి ఏనాటికి ఆదర్శప్రాయుడని అన్నారు. చందస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో సంకీర్తనలను భావయుక్తంగా రాసిన ఘనత అన్నమయ్యకే దక్కుతుందన్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పై రాసిన సంకీర్తనలు ప్రజలలో ఎంతో భక్తి భావాన్ని పెంచాయని వారన్నారు.. వెంకటేశ్వరస్వామి ఘనతను తన కీర్తనల ద్వారా ప్రపంచానికి తెలియజేసినా మహోన్నత గాయకుడు అన్నమయ్య అని వారు కొనియాడారు.. ఈ సందర్భంగా గానగంధరుడు పాటూరి శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీవీ ఆర్టిస్ట్ సింగంశెట్టి మురళీమోహన్రావు. జయప్రకాశ్. కేత .సుబ్బారావు..దగ్గుపాటి రాధాకృష్ణ. మహేష్. సీనయ్య సత్యం .ప్రసాద్ .ఆనంద్ .ఎస్కే షఫీ ..మారి .మస్తాన్. అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# మానవజన్మకు సార్థకత...నేను నాది



**నెల్లూరు డెస్క్ (మేజర్ న్యూస్ )**

కన్నతల్లి కడుపులోంచి బయటపడి,
తొలిసారి ఊపిరిని పీల్చిన క్షణం నుంచి,
పుడమితల్లి కడుపులోకి చేరుకునేందుకు
ఆఖరిసారి ఊపిరిని విడిచిపెట్టడం దాకా
సాగే ప్రస్థానం పేరే 'నేను...!'
ఈ 'నేను'లి ప్రాణశక్తి అయిన ఊపిరికి మారుపేరు!
ఊపిరి ఉన్నంతదాకా 'నేను'
అనే భావన కొనసాగుతూనే ఉంటుంది.
జననమరణాల మధ్యకాలంలో సాగే జీవనప్రవంతిలో
ఈ 'నేను' ఎన్నెన్నో పోకడలు పోతుంది.
మరెన్నో విన్యాసాలూ చేస్తుంది.
ఈ ' నేను ' లోంచే
నాది అనే భావన పుడుతుంది!
ఈ 'నాది' లోంచి నావాళ్ళు, నాభార్య, నాపిల్లలు, నాకుటుంబం, నాఆస్తి, నాప్రతిభ, నాప్రజ్ఞ, నాగొప్ప...
అనేవీ పుట్టుకొచ్చి చివరికి ఈ 'నేను' అనే భావన భూమండలాన్ని కూడా మించిపోయి, ఆకాశపు సరిహద్దును కూడా దాటిపోయి,
నిలువెత్తు విశ్వరూపాన్ని దాల్చి
అహం గా ప్రజ్వరిల్లుతుంది.
'అహం' అనే మాయ పొర కమ్మేసిన స్థితిలో ఈ 'నేను' నేనే సర్వాంతర్యామిని అని విర్రవీగుతుంది.
నాకు ఎదురే లేదని ప్రగల్భాలూ పలుకుతుంది.
పంతాలతో పట్టింపులతో,
పగలతో ప్రతీకారాలతో
తన ప్రత్యర్థిని సర్వనాశనం చేయడానికీ సిద్ధపడుతుంది.
బాల్య, కౌమార, యౌవన, వార్ధక్య దశలదాకా విస్ఫులింగ తేజంతో విజేతగా నిలిచిన 'నేను' అనే ప్రభ ఏదో ఒకనాడు మృత్యుస్పర్శతో కుప్పకూలిపోతుంది.
వందిమాగధులు కైవారం చేసిన శరీరం కట్టెలా మిగులుతుంది.
సుందరీ మణులతో మదనోత్సవాలు జరుపుకొన్న దేహం నిస్తేజంగా పడి ఉంటుంది.
సుఖభోగాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగిన నేను
చుట్టూ చేరిన బంధుమిత్ర సపరివారపు జాలి చూపులకు కేంద్ర బిందువుగా మారుతుంది.
కడసారి చూపులకోసం,
కొన్ని ఘడియలపాటు ఆపి ఉంచిన విగతజీవికి అంతిమయాత్ర మొదలవుతుంది.
మరుభూమిలో చితిమంటల మధ్యే సర్వబంధనాల నుంచీ విముక్తి కలుగుతుంది.
మొలకుచుట్టిన ఖరీదైన కౌపీనంతో సహా,
మొత్తంగా కాలి బూడిద అవుతుంది.
నేనే శాసన కర్తను,
నేనే ఈ భూమండలానికి అధిపతిని,
నేనే జగజ్జేతను...
అని మహోన్నతంగా భావించిన నేను లేకుండానే మళ్ళీ తెల్లవారుతుంది.
రోజు మారుతుంది.

ఊపిరితో మొదలై ఊపిరితో ఆగిన 'నేను'
కథ అలా సమాప్తమవుతుంది.

అందుకే ఊపిరి ఆగకముందే 'నేను' గురించి తెలుసుకో అంటుంది భగవద్గీత.
చితిమంటలను చూస్తున్నప్పుడు కలిగేది శ్మశానవైరాగ్యం మాత్రమే.
అది శాశ్వతం కానే కాదు.
'నేను' గురించిన సంపూర్ణమైన అవగాహనతో ఉన్నప్పుడే, పరిపూర్ణమైన వైరాగ్యస్థితి సాధ్యమవుతుంది.
వైరాగ్యం అంటే అన్నీ వదిలేసుకోవడం కానేకాదు. దేనిమీదా మోహాన్ని కలిగి ఉండకపోవడం, తామరాకుమీద నీటి బొట్టులా జీవించగలగడ.
స్వర్గ నరకాలు ఎక్కడో లేవు. మనలోనే ఉన్నాయి.
మనిషికి, ఆత్మదృష్టి నశించి బాహ్యదృష్టితో జీవించడమే 'నరకం!'
అంతర్ముఖుడై నిత్యసత్యమైన ఆత్మదృష్టిని పొందగలగడమే 'స్వర్గం!'
ఈ జీవన సత్యాన్ని తెలియచేసేదే వేదాంతం.
నిజాయతీగా, నిస్వార్థంగా, సద్వర్తనతో, సచ్ఛీలతతో భగవత్ ధ్యానంతో జీవించమనేదే వేదాంతసారం.
అహం బ్రహ్మోస్మి అంటే
అన్నీనేనే అనే స్థితి నుంచి త్వమేవాహమ్ అంటే- నువ్వేనేను అని భగవంతుడి పట్ల చిత్తాన్ని నిలుపుకోగల తాదాత్మ్య స్థితిని చేరుకోగలిగితేనే మానవజన్మకు సార్థకత.

# కౌంటింగ్ ప్రారంభమానికి ముందుఎన్నికల ఫలితాలు వెల్లడించే సమయంలో పార్టీ ఏజెంట్లు గమనించవలసిన అతి ముఖ్యమైన అంశాలు....!

**నెల్లూరు (మేజర్ న్యూస్ )** 1) ఫారం 17సీ మీ దగ్గర వుంచుకోవాలి. ఎన్నికల అయిన తేదీ నాడే ప్రిసైడింగ్ అధికారి ఏజెంట్లతో సంతకం చేసినదే మీరు తీసుకోవాలి. ఈ ఫారం 17సీ ఏజెంట్లు సంతకాలు లేనిదైతే ఏదో అవకతవకలు జరిగినట్లు భావించాలి. 2) ప్రతి పోలింగ్ కేంద్రం (పోలింగ్ స్టేషన్ ) ఫారం 17సీలో వున్న కంట్రోల్ యూనిట్ (సి. యూ. నెంబర్ ) నెంబరు, మిషన్ పైన వున్న నెంబరు సరిచూసుకోవాలి. పోలింగ్ రోజున ఏదైనా సమస్య వచ్చినప్పుడు సీ.యు (కంట్రోల్ యూనిట్) మార్చినా అది ఫారం 17 సీ మార్చినట్లు చూపించివుండాలి. ఒక వేళ ఆ నెంబరు మ్యాచ్ కాకపోతే కౌంటింగ్ ఆపి ఆర్.ఓ గారితో సంప్రదించి కౌంటింగ్ ప్రారంభించాలి. 3) ఫారం 17సీ లో నమోదైన ఓట్ల సంఖ్య మరియు సీ.యు (కంట్రోల్ యూనిట్)లో చూపిస్తున్న ఓట్ల సంఖ్య సమానంగా వుండాలి. ఒక వేళ లేక పోతే రిటర్నింగ్ అధికారి అడిగి నివృత్తి చేసుకొన్న తర్వాత రిజల్ట్ కౌంటింగ్ ప్రారంభించాలి. ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో రెవెన్యూ వారు ప్రిసైడింగ్ అధికారులకు సరైన శిక్షణ లేని కారణంగా కొంత మంది ప్రిసైడింగ్ అధికారులకు సీ.ఆర్.సీ గురించి (%జశ్రీశింవ =వంబశ్రీ జశ్రీమ్ఖతీ%) అర్థం కాక పోవడం వల్ల కొంత సమస్య వచ్చింది. వాస్తవంగా ఏజెంట్లు సమక్షంలో మాక్-పోల్ జరిపి అందులో వున్న ఓట్లను సీ.ఆర్.సీ (%జశ్రీశింవ =వంబశ్రీ జశ్రీమ్ఖతీ%) చేసి వాస్తవ ఎన్నిక జరగాలి. ఒక వేళ సీ.ఆర్.సీ చేయని సందర్భంలో మాక్-పోల్ చేసిన ఓట్లను వి.వి.పాట్ నుండి వేరు చేసి సీల్డ్ కవర్ (వైట్ బాక్స్)లో వుంచిన వాటిని లెక్కించి, సీ.యులో వాస్తవంగా పోల్ అయిన గ్రాస్ ఓట్ల నుండి తీసివేసి నికరంగా వచ్చిన ఓట్లను తుది ఓట్లుగా పరిగణించాలి. 4) కంట్రోల్ యూనిట్ కు వున్న అన్ని సీళ్ళను ఫారం 17సీ లో వున్న నెంబర్లతో సరిగా వున్నాయా లేదా ఖచ్చితంగా సరిచూసుకోవాలి.

5) మిషన్ పైన సీళ్ళు ఏవైనా చిరిగివున్నాయా లేదా సరిగ్గా వున్నాయా? తనఖీ చేసుకోవాలి. ఇది అతి ముఖ్యమైన అంశం. 6) కంట్రోల్ యూనిట్ (%జఖ%)పైన అన్ని సీళ్ళ పైన ఏజెంట్లు మరియు అధికారుల సంతకాలు వుంటాయి, అవి సరిగ్గా వున్నాయా లేదా సరిచూసుకోవాలి. అనుమానం వస్తే నివృత్తి చేసుకొన్న తర్వాతే కౌంటింగ్ ప్రారంభించాలి.




7) పోలింగ్ సమయంలో ఏదైనా పోలింగ్ కేంద్రంలో సాంకేతిక కారణాలతో మరో మిషన్ వాడివుంటే, వాటి వివరాలు కూడా ఫారం 17సీ నమోదు చేసి వాటి వివరాలు కూడా సరి చూసుకోవాలి.

-అతి ముఖ్యమైన విషయం రిజల్ట్ బటన్ నొక్కిన తర్వాత గుర్తించ వలసిన క్రింద అంశాలుమీ నియోజకవర్గంలో నోటాతో కలిపి పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్యను చూపించాలి. 9) పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల సంఖ్య 17సీలో పోలైన ఓట్లతో సమానంగా వుండాలి. 10) కంట్రోల్ యూనిట్ లో పోలింగ్ తేది, పోలింగ్ ప్రారంభం సమయం మరియు పోలింగ్ ముగింపు సమయం గంటలు మరియు సెకన్లతో సహా చూపిస్తుంది, వాటిని సరిచూసుకోవాలి.

11) పైన తెలిపిన అన్ని విషయాలపైన మీరు సంతృప్తి చెందినట్లు అయితేనే ప్రతి రౌండ్ లో మీరు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించడానికి సంసిద్ధత తెలపాలి.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరు...?





**నెల్లూరు (మేజర్ న్యూస్ )**
బిజెపి నాయకులు ఎవరు...?పవన్ కల్యాణ్ ..?చంద్రబాబు నాయుడు ..? జగన్మోహన్ రెడ్డి ..?ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేసులో ఉన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం కను సన్నల్లో ముఖ్యమంత్రులు ఉండే అవకాశం ఉంది.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో... 26 జిల్లాలు...25 పార్లమెంటులు...175 అసెంబ్లీ స్థానాలు...బిజెపి 10 అసెంబ్లీ 6 లోక్ సభ...జనసేన 21 అసెంబ్లీ 2 లోక్ సభ..తెలుగుదేశం 144 అసెంబ్లీ 17 లోక్ సభ,వైసిపి 174 అసెంబ్లీ 25 లోక్ సభ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసంబ్లీకి పోటీ చేసిన స్థానాలు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అవ్వాలంటే 88 అసెంబ్లీ స్థానాలు ఎ పార్టీ వారివి..?బిజెపి షణ్ముఖ వ్యూహములో భాగంగా పవన్ కళ్యాణ్ కీలక పాత్ర వహించే అవకాశం ఉంది.తెలుగుదేశం పార్టీలో నాయకులు,వైసిపి పార్టీ నాయకులు,కొంత మంది నాయకులు పవన్ కళ్యాణ్ కి మరియు బిజెపి పార్టీ వారికి టచ్ లో ఉండే అవకాశం ఉంది.ఎంత మంది నాయకులు అదృష్టవంతులో చూడాలి మరి.వైసిపి పార్టీ వారికి సుమారు 80 స్థానాలు వస్తే బిజెపి పార్టీ వారు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా....?తెలుగుదేశం పార్టీ వారికి సుమారు 80 స్థానాలు వస్తే ఎన్డిఏ బాగములో జనసేన పార్టీ నాయకుడు లిపవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా...?బిజెపి మ్యానిఫెస్టో...!జనసేన తెలుగుదేశం ఉమ్మడి మ్యానిఫెస్టో...!వైసిపి మ్యానిఫెస్టో...!ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరి మేనిఫెస్టో అమలవుతుందో చెప్పలేని పరిస్థితి...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో...ఒక స్పీకర్...ఇద్దరు డిప్యూటీ స్పీకర్లు...ఒక చీఫ్ విప్...ఇద్దరు విప్ లు...
ఒక ముఖ్యమంత్రి...నలుగురు ఉప ముఖ్యమంత్రులు...25 మంత్రులు...రాష్ట్ర మంత్రి వర్గం ఏర్పాటు...25 మంత్రులు ఎవరు ఉంటారు...ముస్లిం వర్గానికి...క్రిస్టియన్ వర్గానికి...మహిళా సామాజిక వర్గానికి...ఎస్ టి.. ఎస్ సి సామాజిక వర్గానికి...బిసి సామాజిక వర్గానికి....రెడ్డి సామాజిక వర్గానికి...కమ్మ సామాజిక వర్గానికి...కాపు సామాజిక వర్గానికి...వైశ్య సామాజిక వర్గానికి...క్షత్రియ సామాజిక వర్గానికి...మత్స్యకారు సామాజిక వర్గానికి...జిల్లాలో వారిగా...లోక్ సభ వారిగా...పార్టీలు వారిగా...యువతల వారిగా...సీనియర్ నాయకులు వారిగామంత్రి వర్గం విస్తరణ ఉంటుంది.పవన్ కళ్యాణ్ కేంద్రానికి వెళితే జనసేన పార్టీ యొక్క తలుపులు మోసికోవలసిన పరిస్థితి.చంద్రబాబు నాయుడు వయస్సు పెరిగే కొలది తెలుగుదేశం పార్టీ దిశా నిర్దేశం రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందో చూడాలి మరి.ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి పార్టీ కీలక పాత్ర ఉంటుంది అని చెప్పవచ్చు.ఏది ఏమైనా బిజెపి పార్టీ వారు పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి... మంత్రులను నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి.గెలిచిన ఎమ్మెల్యే లు కండువాలు ఏ పార్టీ వారికి ఉంటుందో చూడాలి మరి.



**ఈ ఫోటో మనసుతో చూడండి!**

**కళ్ళు మరచి పోవచ్చు.....! మనసు మరచిపోదు.....!**

**హృదయం బరువెక్కిపోతోంది..........**

**మన్నించమని కోరడానికీ మాటలు రావడంలేదు.**

**కారణాలు కాదు.....! పరిష్కారాలు కావాలి....**

## రీ పోలింగ్ నిర్వహించాలంటూ హైకోర్టులో పిటిషన్



**అమరావతి (మేజర్ న్యూస్ )**ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అక్కడక్కడ చెదురుమదు రు ఘటనలు మినహా ప్రశాతంగా ముగిసింది. ముఖ్యంగా పల్నాడు, తిరుపతి, నరసారావుపేట, మాచర్ల, చంద్రగిరి పాంతా ల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.
ఈ క్రమంలో కౌంటింగ్ తేదీ సమీపిస్తున్న వేళ సంచలన పరిణామం చోటుచేసుకుం ది. సత్తెనపల్లి నియోజకవ ర్గం పరిధిలోని 236, 237, 253, 254 పోలింగ్ స్టేషన్ల లో రీ పోలింగ్ నిర్వహించా లంటూ ఏపీ హైకోర్టులో మంత్రి అంబటి రాంబాబు పిటిషన్ దాఖలు చేశారు.
ఈ పిటిషన్‌లో ఈసీ, సీఈ వో సహా మరో ఐదుగురిని చేర్చారు. కాగా, ఆ పిటిష న్‌పై రేపు హైకోర్టు ధర్మాస నం విచారణ చేపట్టనుంది.
అయితే, పోలింగ్ లో మాచర్లలో ఈవీఎం ధ్వంసం కావడంతో అక్కడ రీ పోలింగ్ నిర్వహిస్తారని జోరుగా ప్రచారం జరుగుతుంది.
ఈ క్రమంలోనే ఆ వదంతు లకు ఎన్నికల ప్రధాన అధికారి మీనా క్లారిటీ ఇచ్చారు. ఈవీఎం ధ్వంసం అయినా. అందులోని డేటా భద్రంగా ఉందని అన్నారు. మాచర్లలో రీ పోలింగ్ నిర్వహించే అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## మోత మోగనున్న టోల్ గేట్ చార్జీలు




**నెల్లూరు (మేజర్ న్యూస్ )**జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుములు జూన్ 2 నుంచి పెరగను న్నాయి. ఏటా ఏప్రిల్ 2న ఈ ఛార్జీల ను పెంచుతారు. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ పెంపు ను వాయిదా వేయాలని ఎన్‌హెచ్‌ఏఐని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికలు ముగియడంతో జూన్ 2 నుంచి టోల్ ఛార్జీలను సగటున 5శాతం పెంచి వసూలు చేయను న్నారు.

# విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానం





**నెల్లూరు/ వెంకటాచలం (మేజర్ న్యూస్ )**విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి. సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కాకుటూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాత కోత్సవ కార్యక్రమంలో సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ను ఇవ్వడం చాలా మంచి పరిణామం అన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ సమాజానికి మంచి పౌరులను అందిస్తుంది అన్నారు. ప్రముఖ కవి తిక్కన నెల్లూరు జిల్లా కు సంబంధించిన వారేనన్నారు. నెల్లూరు జిల్లాలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చదువుకున్నారన్నారు.అలాగే భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ జిల్లా వాసి అని గుర్తు చేశారు. ఈజిల్లాలోనే ఎంతోమంది ప్రముఖులు చదువుకున్నారన్నారు. భారతదేశంలో ఉన్న 1168 యూనివర్సిటీలలో 12.3 కోట్ల మంది విద్యార్థులు ఉన్నతస్థాయి చదువులు చదువుకుంటున్నారన్నారు. భారతదేశంలో 80శాతం మంది ఉన్నతశ్రేణి విద్యార్థులు ఇతర దేశాలకు వెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

**29 విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం : వీసీ.....**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి జి.ఎం. సుందరవల్లి మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్నాతకోత్సవం సందర్భంగా 29 మందికి గోల్డ్ మెడల్స్ ను గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. అలాగే స్నాతకోత్సవాల సందర్భంగా 275 మంది డిగ్రీ పట్టాలు, పరోక్షంగా 3వేల 301 మందికి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ఇవ్వటం వల్ల యూనివర్సిటీలో అనేక రకమైన ఇంజనీరింగ్ కోర్సులు ఏర్పాటు చేయడానికి అవకాశం వచ్చింది అన్నారు. అలాగే యూనివర్సిటీని అభివృద్ధి చేయడానికి మరియు సదుపాయాలు కల్పించుకోవడానికి అవకాశం వచ్చింద న్నారు. రాబోయే రోజుల్లో యువతకు అవసరమైన మరిన్ని కోర్సులు ఏర్పాటుచేసి విద్యను అందించ డానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారా యణన్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి డి. ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి , టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**నెల్లూరు (మేజర్ న్యూస్ )** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ కూడా పాల్గొన్నారు.

## బలహీనంగా పవర్ టర్నల్ డైవర్షన్ కెనాల్



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల లోని బాలాజీ పవర్ ప్లాంట్ టన్నల్ డైవర్షన్ కెనాల్ కోతకు గురై బలహీనపడుతోంది. సోమశిల జలాశయం నుండి పవర్ టర్నల్ కు విద్యుత్ ఉత్పత్తికై నీటి విడుదల జరిగి ఆ జలాలు డైవర్షన్ కెనాల్ ద్వారా పెన్నాలోకి కలుస్తాయి. నిత్యం పవర్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. జలాశయంలో నీటి లభ్యత ఆధారంగా 1000 నుంచి 2000 క్యూసెక్కుల వరకు నీరు సరఫరా అవుతుంది. ఉత్పత్తి జరిగాక ఆ నీరు తిరిగి పెన్నా నదిలోకి చేరుతుంది.ఈ డైవర్షన్ కెనాల్ వాల్ నిర్మాణం ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం అయిన కొన్ని సంవత్సరాల తరువాత చేపట్టారు. అయితే కెనాల్ సైడ్ వాల్ కాంక్రీట్ పనుల్లో నాణ్యత లేకపోవడంతో చేపట్టిన కొన్ని నెలలకే అవి పగుళ్లు ఇచ్చి నీటిలోకి కృంగిన పరిస్థితి చోటుచేసుకుంది. ఆ తరువాత ప్రాజెక్టు అధికారులు ప్రతిష్ట సైడ్ వాల్ పనులునిర్వహించాలని ప్లాంట్ యాజమాన్యానికి పలుమార్లు సూచించిన వారు పట్టించుకున్న దాఖలాలే లేవు. రెండు సంవత్సరాల క్రితం జలాశయానికి వచ్చిన భారీ వరదల తాకిడి నేపథ్యంలో పెన్నా పరివాహక మట్టికట్ట తో పాటు ఈ ప్రాంతాలు కోతకు గురయ్యాయి. మరో మారు అలాంటి ఉప్పెన లాంటి వరదలే కొనసాగితే కాలువ సైతం కోతకు గురై నీరు ప్రాజెక్టు క్యాంప్ కాలనీలోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# కౌంటింగ్ నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి.



**-రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని 117 - నెల్లూరు సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., తెలిపారు. ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలనుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టనున్నామని తెలిపారు. అనంతరం 8.30 గంటలనుంచి ఈవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది అందరూ అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ఓట్లను కార్పొరేషన్ కార్యాలయం స్ట్రాంగ్ రూమ్ నుంచి భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో జూన్ 3 వతేదీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రియదర్శిని కళాశాల కౌంటింగ్ కేంద్రానికి తరలించనున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఏజంట్లను నియమించుకుని, కౌంటింగ్ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. నియమించుకున్న ఏజంట్లకు సంభందించిన రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి ఐ.డీ కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాంగణంలో తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు.

కనుపర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ వసతి కల్పించామని, పాఠశాలనుంచి ప్రియదర్శిని కళాశాలకు ప్రత్యేక మినీ బస్సుల సౌకర్యం కల్పించామని తెలిపారు.

సిబ్బంది అందరికీ అవసరమైన స్నాక్స్, భోజన వసతి కల్పించనున్నామని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలో నిబంధనల సూచికలు, కౌంటింగ్ వివరాలు ప్రదర్శించేందుకు భారీ స్క్రీన్లను ఏర్పాటు చేయనున్నామని సూచించారు. కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేనందున, వాటి కోసం ప్రత్యేకంగా డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేసి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేద్దామని ఆర్.ఓ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు , ప్రతినిధులు అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఆర్. ఓ.లు,వెంకటేశ్వరరావు,దేవి కుమారి , వెంకటరమణ, ఎలెక్షన్ డి.టీ.మాధవి,స్వర్ణ, చక్రపాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ కు ఘనంగా వీడ్కోలు

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లా కాకుటూరులో వున్న విక్రమ సింహపురి యూనివర్శిటీ స్నాతకోత్సవం లో పాల్గొని విజయవాడ వెళుతున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ , జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీస్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జిఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ రామ చంద్రా రెడ్డి వీడ్కోలు పలికారు. మంగళవారం రాత్రి నెల్లూరు విచ్చేసిన గవర్నర్ బుదవారం విక్రమ సింహపురి యూని వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని నెల్లూరు నుండి సాయంత్రం 6 గంటలకు సంఘమిత్ర ట్రైన్ లో బయలుదేరి విజయవాడ వెళ్లారు. ఈ కార్యక్రమంలో



జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, రెవెన్యూ డివిజనల్ అధికారి మ లోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, నుడా



వైస్ చైర్మన్ టి. బాపిరెడ్డి, ఎక్సైజ్ శాఖ ఇ .ఎస్ కె.నాగమల్లేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.